క్లుప్తంగా

కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్

గుత్తి: పట్టణంలోని జంగాల కాలనీలో మూడో రోజూ కూడా పోలీస్ పికెటింగ్ కొనసాగింది. గత శనివారం సాయంత్రం బుడగ జంగం, బాల సంతు కుల ధ్రువీకరణ విషయంపై విచారణ చేయడానికి తహసీల్దార్ మహబూబ్ బాషా వెళ్లిన సమయంలో కాలనీకి చెందిన ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మరోసారి ఘర్షణ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప ఆదేశాలతో గుత్తి సీఐ వెంకటరామిరెడ్డి జంగాల కాలనీలో పోలీసుల పికెటింగ్ ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



వసతులపై ఆరా తీస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా

తాడిపత్రి టౌన్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సభ్యుడి ఎన్నికకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాను సోమవారం మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి మృతితో ఖాళీగా ఏర్పడిన స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి సుంకులమ్మ పాలెంలోని చర్చి స్కూలులో రెండు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఎంపిక చేశారు. పోలింగ్ కేంద్రాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. మంగళవారం వార్డుకు సంబంధించి వివిధ పార్టీల నాయకులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఆటో బోల్తా: ముగ్గురు విద్యార్థినులకు గాయాలు



గాయపడిన మేఘన, రమాదేవి, దీపిక

పామిడి: మండలంలోని దేవరపల్లి–ఓబుళాపురం గ్రామాల మధ్య ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద సోమవారం సాయంత్రం ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఖాదర్‌పేట జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న దేవరపల్లి గ్రామానికి చెందిన ఓబులేసు కుమార్తె మేఘన, నరసింహులు కుమార్తె రమాదేవి, చంద్రశేఖర్ కుమార్తె దీపిక గాయపడ్డారు. వివరాలు.. అనుంపల్లి నుంచి ఆటోతో ముత్యాలు దేవరపల్లికి బయలుదేరాడు. అదే సమయంలో స్పెషల్ క్లాస్ వదలడంతో దేవరపల్లి వెళ్లేందుకు విద్యార్థినులు ఆటో ఎక్కారు. తీరా సంఘటనా స్థలానికి వచ్చే సరికి అధిక వేగం, అజాగ్రత్త వల్ల ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో మేఘనకు ఎడమకాలు విరిగింది. ముఖానికి రక్త గాయాలు అయ్యాయి. అలాగే రమాదేవి చేయి విరిగి గాయాలయ్యాయి. దీపిక, డ్రైవర్ ముత్యాలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటినా పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం, కేవీపీఎస్ నాయకులు కోరారు. సోమవారం గార్లదిన్నెలో బస్టాండ్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు నాగరాజు, చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ఎగువపల్లి వద్ద 259 సర్వే నంబర్ పుష్పగిరి దేవుడి మాన్యంలో నిరుపేదలు ఇళ్ల స్థలాలు కోసం తాత్కాలికంగా గుడిసెలు వేసుకుంటే తొలగించడం సరికాదన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

తాడిపత్రి టౌన్: పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ తాలుకా కార్యదర్శి రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో సోమవారం సీపీఐ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. సీబీరోడ్డు, గాంధీ సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
- ఏడో రోజు కొనసాగిన ప్రజా సంక్షేమయాత్ర
- సంఘీభావం తెలిపిన మంత్రి ఉషశ్రీచరణ్





ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి గుమ్మడి కాయతో హారతి ఇస్తున్న మహిళలు, మంత్రి ఉషశ్రీచరణ్, ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

పెద్దవప్పూరు: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి టీడీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఏడో రోజు ప్రజా సంక్షేమ యాత్ర చెర్లోపల్లి నుంచి ప్రారంభమైంది. తురకపల్లి, చిన్నయక్కలూరు, చాగల్లు వరకూ సాగింది. పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు మండలం నుంచే గాక పెద్దవడుగూరు, యాడికి, తాడిపత్రి మండలాల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. చాగలు ప్రాజెక్టు వద్ద రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ప్రాజెక్టు వద్ద గంగపూజ చేశారు. అనంతరం చాగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏ నాయకుడికైనా ప్రజలు ఓట్లేసి గెలిపించాలంటే ప్రజలకు ఆ నాయకుడిపై నమ్మకం ఏర్పడితేనే పట్టం కడతారన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్ల కోసం చుట్టపు చూపుగా వచ్చి పలకరించిన వారిని నమ్మి ఓట్లేసే పరిస్థితి లేదన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జేసీ అనుచరులు

చాగల్లులో జేసీ అనుచరులకు షాక్ తగిలింది. దాదాపు 20 కుటుంబాలు టీడీపీని వీడి, వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వాసుదేవ రెడ్డి, రఘునాథరెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

నేడు చాగల్లు నుంచి పాదయాత్ర

సంక్షేమ పాదయాత్ర ఎనిమిదో రోజు మంగళవారం చాగల్లు గ్రామం నుంచి ప్రారంభం కానుంది. తబ్జూల, శింగన గుట్టపల్లి వరకూ కొనసాగుతుంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి అక్కడే బస చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో జిల్లా కో–ఆపరేట్ బ్యాంకు అధ్యక్షురాలు లిఖిత, జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, ముచ్చుకోట అమర్‌నాథ రెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, తురకపల్లి లక్ష్మీరెడ్డి, శివారెడ్డి, చిన్నయక్కలూరు ఓబిరెడ్డి, నారాయణప్ప, చాగల్లు సూరి, వాసుదేవ రెడ్డి, రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలం

గుంతకల్లుటౌన్: సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని తెలిపారు. సోమవారం అంబేడ్కర్ నగర్‌లో భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజాసేవకు పాటుపడుతున్న మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులను సన్మానించారు. చైర్‌పర్సన్ భవాని మాట్లాడుతూ.. మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని వారిని వారు ప్రతిక్షణం నిరూపించుకుంటున్నారని చెప్పారు. ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళా అభ్యున్నతితోనే కుటుంబం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి అన్ని రంగాల్లో మహిళలకే ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళల భద్రతకు అమలు చేస్తున్న దిశా చట్టం గురించి వివరించారు. మహిళలు చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వార్డు కౌన్సిలర్ జింకల సుజాత, మెప్మా సీఎంఎం భవానీ, సీఓలను సత్కరించారు. కార్యక్రమంలో రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షురాలు జింకల సరస్వతి, ప్రధాన కార్యదర్శి సోమనాబి, విజయ, పర్వీన్, సుశీల పాల్గొన్నారు

గుత్తి: పట్టణంలోని గాజుల బావి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గాజుల బావి, కర్రెమ్మ గుడి అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో సీడీపీఓ నాగమణి, ఏసీడీపీఓ ఢిల్లీశ్వరి సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రోజ్‌మేరీ పాల్గొన్నారు.

పేర్ల ఎదుట నంబర్ మాత్రమే వేయాలి



మాట్లాడుతున్న ఆర్‌డీఓ రవీంద్ర

గుంతకల్లుటౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఉండే బాక్సుల్లో మాత్రమే 1, 2, 3 ప్రాధాన్యత క్రమంలో నంబర్లు మాత్రమే వేయాల్సి ఉంటుందని గుంతకల్లు ఆర్‌డీఓ రవీంద్ర తెలిపారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఎమ్మెల్సీ ఓటు వినియోగంపై పట్టభద్రులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆర్‌డీఓ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో తేడాను గమనించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లల్లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఉన్న గడిలో మాత్రమే అంకెను వేయాలన్నారు. అప్పుడే ఆ ఓటు చెల్లుతుందన్నారు. అలా కాకుండా స్వస్తిక్, తప్పు లేదా ఒప్పు గుర్తులు వేసినా.. అక్షరాలు రాసినా ఆ ఓట్లు చెల్లవని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలో అధికారులు ఇచ్చే మార్కర్‌తోనే బ్యాలెట్ పేపర్‌పై నంబర్ వేయాల్సి ఉంటుందన్నారు. తమ జేబులో ఉన్న పెన్నుతో నంబర్ వేసినా ఆ ఓటు చెల్లదని స్పష్టం చేశారు. ప్రాధాన్యతా క్రమంలో మీకు ఇష్టమైన అభ్యర్థి ఎదురుగా 1 అని అంకెను వేసి, ఆ తరువాత ఇష్టమైన వారికి 2, 3 ఓట్లు వేయవచ్చని లేదా వేయకుండా వదిలేయవచ్చని వివరించారు. ఓట్ల లెక్కింపుపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు వినియోగం, ఓట్ల లెక్కింపుపై శిక్షణ పొందిన ఏసీపీ కెఎండీ.ఇసాక్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, తహసీల్దార్ బి.రాము, ఎంపీడీఓ జాషువా, ఎంఈఓ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

పామిడి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు ప్రక్రియపై సోమవారం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ జయానాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ ఆధ్వర్యంలో పామిడి మదీనా కాలనీ, పీ కొండాపురం గ్రామ సచివాలయాలు, టీసీ హైస్కూల్‌లో ఓటు వేసే విధానంపై వివరించారు. మండల వ్యాప్తంగా పట్టభద్రుల ఓటర్లు 1,898 మంది, టీచర్ ఓటర్లు 122 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

ఓటరు స్లిప్పులు అందజేయాలి

యల్లనూరు: స్థానిక సచివాలయం–2లో సోమవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ కొండన్న సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటరు స్లిప్పులను అందించాలన్నారు. ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నుంచి అందిన గోడపత్రికలు(బ్యానర్లను) ప్రతి సచివాలయం, ప్రజలు కలిసే ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. అనంతరం ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి గీత, రాయలసీమ యునైటెడ్ ఫోరం కమిటీ సభ్యుడు కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

పెద్దవడుగూరు: స్థానిక జెడ్పీ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ఈరమ్మ తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

బుక్కరాయసముద్రం: సత్యసాయి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలని సత్యసాయి వాటర్ సప్లయ్ కార్మిక యూనియన్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి విన్నవించారు. స్పందించిన కలెక్టర్.. 10 రోజుల్లో 3 నెలలకు సంబంధించిన జీతాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు రాఘవేంద్ర, నాగభూషణ, తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆకట్టుకున్న క్రీడా పోటీలు

యాడికి: స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో సోమవారం బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ తదితరులు ఇరుసు, రాతిగుండు పోటీలను ప్రారంభించారు. ఇరుసు ఎత్తే పోటీల్లో వంకరాజుకాలువ సురేష్, అగ్రహారం రాజా, అప్రా చెరువు పోతులయ్య, మొలకతాళ్ల రాఘవేంద్ర విజేతలుగా నిలిచారు. వీరికి యాడికి ఎంపీటీసీ సభ్యురాలు గుంతా రామాంజనమ్మ, తిరుపతి దంపతులు, వార్డు సభ్యుడు రామచంద్ర, గుర్రాల రామకృష్ణ నగదు బహుమతులు అందజేశారు. రాతి గుండు పోటీల్లో విజేతగా నిలిచిన లాల్‌బాషాకు సూర్యనారాయణ రూ.10 వేలు అందజేశారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన గోసానుపల్లె అర్జున్, మాధవరం రాజశేఖర్‌కు నగదు బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు మండలానికి ఆలూరు సాంబశివారెడ్డి రాక

పుట్లూరు: మండలంలో మంగళవారం ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పుట్లూరు, గూడూరు, బాలాపురం గ్రామ సచివాలయాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

తాడిపత్రి: సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మద్దతుగా పలు కార్పొరేషన్ల చైర్మెన్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ చైర్‌పర్సన్ మంజుల, ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ చామల రాజగోపాల్ తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగనాథరెడ్డి, పామిడి వీరాంజనేయులు, నాయకులు రాంశేఖర్, యోగీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని బేతాపల్లి గ్రామంలో రామాంజనేయులు అనే వ్యక్తి సోమవారం ఆత్మహత్యాయం చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రామాంజనేయులు గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నప్పటికీ వ్యాధి నయం కాలేదు. దీంతో మనస్తాపం చెందిన అతడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పుకు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పొలం నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు ఉరికి వేలాడుతున్న రామాంజనేయులును కిందకు దింపి చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసు పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సలకు అనంతపురంకు తరలించాల్సిందిగా సూచించారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

తాడిపత్రి టౌన్: బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ హామీని విస్మరించినందుకు నిరసనగా సోమవారం రెండో విడత మాదిగల సంగ్రామ పాదయాత్రను ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రారంభించారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. యల్లనూరు రోడ్డు, గాంధీ సర్కిల్, సీబీరోడ్డు మీదుగా ర్యాలీ చేపట్టి.. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆశీర్వదించండి



తాడిపత్రి టౌన్‌: ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



గార్లదిన్నెలో కరపత్రాలు అందజేస్తున్న శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



తాడిపత్రి టౌన్: ప్రచారం చేస్తున్న ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, తదితరులు

తాడిపత్రి టౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో దిగిన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని సీఎం జగనన్నకు అండగా నిలవాలని ఎంపీ తలారి రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య కోరారు. మండల పరిధిలోని గనేవారిపల్లి కాలనీలోని వార్డు సచివాలయల్లో సోమవారం ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నజీం మహమ్మద్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగయ్య, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ నిఖిత, మాజీ చైర్మన్ ఆంజనేయులు, మైనారిటీ నాయకుడు మున్నా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, నాయకులు రామశేఖర్, కేశవరెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరక్టర్ కంచెం రామ్మోహన్‌రెడ్డి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగనాథరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కో–ఆర్డినేటర్ చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్ ఫయాజ్ బాషా పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో ప్రచారం

స్థానిక ఆర్టీసీ బస్టాండ్, డిపోలో ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల ప్రచారం చేశారు. వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను కోరారు.

గార్లదిన్నె: మండలంలోని కల్లూరు, గార్లదిన్నెలో సోమవారం రాత్రి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో దిగిన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. త్వరలో పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వస్తాయన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో త్వరలో 6 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి, నాయకులు కుళ్లాయప్ప, అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో దిగిన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కౌన్సిలర్లు కోరారు. సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయం, ప్రైవేట్ బ్యాంకులు, స్కూళ్లల్లో పట్టభద్రులు, టీచర్లను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు.

గుత్తిలో ప్రచారం జోరు..

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీరా, మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రైవేట్ అసోసియేషన్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో కలియ తిరుగుతూ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని టీచర్ ఓటర్లను అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు సులోచన, వాల్మీకి శివ, నరేష్, వరదరాజులు, వార్డు ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు చెన్నాజీ, బోయ వేణు, గుత్తి ప్రైవేట్ టీచర్ల అసోసియేషన్ చైర్మన్ జయరాం, సెక్రెటరీ అల్లా బకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు, సంయుక్త కార్యదర్శి షేక్షావలి పాల్గొన్నారు.

పామిడి మండలంలో..

పామిడి: మండలంలోని కాలాపురం, జీ కొట్టాల, దేవరపల్లి, ఓబులాపురం, ఖాదర్‌పేట గ్రామాల్లో సోమవారం పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. పార్టీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ మురళీ మోహన్‌రెడ్డి, పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, సచివాలయాల రూరల్ కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి తదితరులు వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగిరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి బీ రమణారెడ్డి పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

యాడికి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సచివాలయ మండల కన్వీనర్ శివప్రసాద్ కోరారు. మండలంలోని రాయలచెరువు, చిక్కేపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో చిక్కేపల్లె అశోక్ రెడ్డి, శివయ్య, రషీద్, ఉపేంద్రగౌడ్, హనుమంత రెడ్డి, రవికాంత్, నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం చెదుల్ల, రోటరీపురం, వడియంపేట, బీకేఎస్, నీలాంపల్లి, గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనవర్ బయపరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నారాయణస్వామి, వైస్ ఎంపీపీ రామగోపాల్, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రషీద్, నారాయణస్వామి పాల్గొన్నారు.

శింగనమల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి కోరారు. సోమవారం శింగనమలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నగేష్, జిల్లా రైతు విభాగపు అధ్యక్షులు నారాయణ, చెన్నకేశవులు, జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ నూర్ మహ్మమ్మద్, నవీన్ లక్ష్మీనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, భాస్కర్, భాస్కర్‌రెడ్డి, జెల్లి శ్రీనివాసులు, నాగవర్ధన్, నారాయణస్వామి పాల్గొన్నారు.

గుత్తి రూరల్: కరిడికొండ, తొండపాడు, ఇసురాళ్లపల్లి, కొత్తపేట, జక్కలచెరువులోని సచివాలయాలు, పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రమేష్‌బాబు, గురుమస్తాన్, వాసుదేవరెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాష్ రెడ్డి, నాయకులు రాముయాదవ్, మల్లయ్యయాదవ్, సుధాకర్, సురేష్, ప్రవీణ్, కో–ఆప్షన్ సభ్యుడు కాశీం పాల్గొన్నారు.